జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
29 శనివారం, ఆగస్టు 2026 పేజీలు:12




## ఇందిరమ్మ గృహాలతో... పేదింటి ఇంటి కళా సాకారం

- ముష్టిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ చేసిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

# చిన్నంబావిలో సీసీ కెమెరాలకు ఫ్లెక్సీలు, అడ్డం!

## -సీసీ కెమెరాల నిఘాకు బ్రేక్.. చిన్నంబావిలో ప్రజల భద్రతపై ఆందోళన



**చిన్నంబావి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి )**

ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘాకు భారీ కటౌట్ అడ్డంకిగా మారింది. మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తాలో హైమాక్స్ లైట్ స్తంభానికి ఏర్పాటు చేసిన రెండు సీసీ కెమెరాల దృశ్య పరిధిని కటౌట్ అడ్డుకుంటోంది. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వారం రోజుల క్రితం అభివృద్ధి పనులకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్లు కార్యక్రమం పూర్తయిన తర్వాత కూడా తొలగించకపోవడంతో నిఘా వ్యవస్థకు ఆటంకం ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు.ప్రజల రక్షణ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకే అడ్డంకి ఏర్పడితే భద్రత ఎలా? అని ప్రశ్నిస్తున్నారు.చోరీలు, ఇతర అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల్లో నమోదయ్యే దృశ్యాలు పోలీసులకు కీలక ఆధారాలుగా ఉంటాయని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కటౌట్ కారణంగా రెండు కెమెరాల నిఘా పరిధి కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు. “కటౌట్ కారణంగా కెమెరాల్లో దృశ్యాలు కనిపించకపోతే.. ఏదైనా చోరీ జరిగినప్పుడు బాధ్యత ఎవరిది?” అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని సీసీ కెమెరాలకు అడ్డుగా ఉన్న కటౌట్‌ను వెంటనే తొలగించాలని కోరుతున్నారు. పోలీసులు,గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కటౌట్‌ను తొలగించాలని, భవిష్యత్తులో ప్రజల భద్రతకు సంబంధించిన నిఘా వ్యవస్థకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశం

**మహమ్మదాబాద్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి )**

మహమ్మదాబాద్ మండలం లోని చిన్నాయపల్లి గ్రామ పంచాయతి లోని బండమీది పల్లి లో ఈర్లపల్లి మంగమ్మ నారాయణ గారి నూతన గృహ ప్రవేశం జరిగింది.నూతన గృహప్రవేశం నాకు చాలా సంతోషంగా ఉందని లబ్ది దారుడు నారాయణ అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారిలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిపి శాంతి రంగ్యా, ధర్మాపూర్ సర్పంచ్ రాజు ఇందిరమ్మ కమిటీ మెంబర్ రాములు, వేణు గౌడ్, కృష్ణ ఉన్నారు

మొదటిపేజీ తరువాయి

# ఇందిరమ్మ గృహాలతో... పేదింటి ఇంటి కళా సాకారం

- ముష్టిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ చేసిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి, ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇవ్వడం ద్వారా పేద ప్రజల ఇంటి కళా స కారం అయిందని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ స్పష్టం చేశారు. శు క్రవారం పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి 27 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, అందులో భాగంగా నేడు ముచ్చపోతు చెన్నమ్మతిరుపతయ్య, పల్లెముని సునీతశేఖర్  నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలురిబ్బన్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మాజీ ఎంపీటీసీ తలారి ఖాజా , గాదరి చంద్రశేఖర్, టీ. శ్రీనివాసులు ఆహ్వానం మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావు కి, చింతలపల్లి జగదీశ్వర్ రావు కి  పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్కీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరంసత్యనారాయణ వ్రతంలో పాల్గొని, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు గావించారు. నూతన గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలు సమర్పించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వి సత్యం, సర్పంచ్ లాలి బాలు నాయక్, మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య,మాజీ తలారి ఖాజ వెంకట్ స్వామి గౌడ్,డి రవికుమార్,ఉప సర్పంచ్ బై రాముడు,కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ గాదర్ చంద్రశేఖర్,టి శ్రీనివాసులు, సైదులు నరసింహ,పి మల్లేష్, సత్యనారాయణ,శాకుల నారాయణ,తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్ ) వేడుకలు

ఆనందోత్సాహాల తో......

తమ సోదరులను

ఆశీర్వదించిన తో బుట్టువులు

**మహమ్మదాబాద్ 28(ప్రజా జ్యోతి )**

మహమ్మదాబాద్ మండలం లోని పలు గ్రామాల్లో ఉదయం నుంచే రాఖీ పండుగ సందడి నెలకొంది. గ్రామాల్లోని ప్రజలందరూ చిన్న పెద్ద,పేద, ధనిక తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆనందహోత్సవా లతో తమ అక్కా చెల్లెళ్లు సోదరుల క్షేమన్ని కోరుకుంటూ, అన్న దమ్ములు వారికి రక్షణ గా ఉంటామని హామీ ఇస్తూ పండుగ జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ఆడ పడుచులు పుట్టింటికి చేరుకోవడం తో ఇళ్లన్నీ కల కల లాడాయి. సోదరుల కు తిలకం దిద్ది, హారతిచ్చి రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించారు. రాఖీలు, స్వీట్ల కొనుగోళ్ల తో మండల కేంద్రం లోని దుకాణాలు కిట కిట లాడాయి. తమ సోదరుల వద్దకు వెళ్లే మహిళల తో ప్రయాణ ప్రాంగాణాలు, ఆర్ టి సి బస్సులు నిండి పోయాయి.రాఖీ కట్టెందుకు వచ్చిన తమ సోదరీ మణుల తో కుటుంబ సభ్యులందరు చాలా సంతోషంగా పండుగను జరుపుకున్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు,, స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు రక్షా బంధన్ కార్యక్రమంలో పాల్గొని సోదర భావాన్ని పెంపొందేలా ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మదాబాద్ మండల వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది



# మంత్రి ఇలాకాలోనే మహిళలకు రక్షణ కరువు!

ఇక సామాన్యులకు రైజింగ్ తెలంగాణలో రక్షణ ఉన్నదా?

రేవంత్ రెడ్డి చెప్పే రైజింగ్ తెలంగాణ అంటే ఇదేనా!

రాష్ట్రంలో గంజాయి బ్యాచ్ దారుణాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిద్రపోతున్నదా?

ఇసుక దోపిడి మీద ఉన్న ధ్యాస ప్రజల రక్షణపై లేదా?

మక్తల్ పట్టణంలో మహిళపై అత్యాచారశీ అత్యంత దారుణం!

నిందితులను కఠినంగా శిక్షించాలి!

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 28( ప్రజా జ్యోతి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్న రైజింగ్ తెలంగాణ లో మహిళలకు రక్షణ కరువైందని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ విమర్శించారు.శుక్రవారం మరికల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలో మహిళపై జరిగిన సామూహిక అత్యాచారశీ అత్యంత దారుణమన్నారు.మంత్రి ఇలాకాలో మహిళలకు రక్షణ ఏ విధంగా ఉన్నదో తాజా ఘటనే నిదర్శనమన్నారు.మక్తల్ వ్యాప్తంగా ఇసుక దోపిడి మీద ఉన్న ధ్యాస ప్రజల రక్షణపై లేకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు మత్తు,గంజాయి బ్యాచ్ అత్యంత దారుణాలకు, అత్యాచారాలకు పాల్పడుతుంటే హోమ్ మంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఊకదంపుడు మాటలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారన్నారు.రాష్ట్రంలో ఉన్న యాచకులకు ప్రభుత్వ పరంగా రక్షణ కల్పించాలని,నిందితులను కఠినశీగా శిక్షించాలన్నారు



# రక్షాబంధన్..అన్నాచెల్లెల బంధానికి భరోసా

## - సాయి నగర్ కాలనీలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని రెండవ వార్డులో, రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నా చెల్లెలి బంధానికి భరోసాగా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం సాయి నగర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో సర్ లో భాగంగా రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని, బిఎల్ఓ తిరుపతమ్మ, బుక్ కీపర్ పుష్పమ్మ, సిఎల్ఆర్పి పార్వతమ్మ లు మున్సిపల్ కమిషనర్ డి మురళి, మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్కు రాఖీలు కట్టి వారి వద్ద నుండి ఆశీర్వదనం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి మురళి, సుంకరి నిర్మల బాలరాజ్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి రోజు అన్నదమ్ములకు విడరాని బంధమని తోబుట్టుకు ఈ రాఖీ పౌర్ణమి ఎంతో భరోసాగా నిలుస్తుందని ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించారు. ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి విడరాని అన్నా చెల్లెలి బంధంగా తరతరాలుగా కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ రాఖీ పౌర్ణమి రోజున కుల మతాలకు అతీతంగా రాఖీ పౌర్ణమి వేడుకలను జరుపుకోవడం భారత సంస్కృతి అని కమీషనర్ డి మురళీ స్పష్టం చేశారు. రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఉన్నత అధికారులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు





# మల్దకల్ స్వయంభూ తిమ్మప్ప స్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

**మల్దకల్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఆది శిలా క్షేత్రమైన మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి) దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లి నాయగన్,డీఈఈ ఓం ప్రకాష్,ఈఈ రణవీర్,అసిస్టెంట్ స్థపతి సంజీవ్ తెలిపారు.శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ అధికారులు మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ విశిష్టత,చారిత్రక ప్రాశస్త్యం గురించి ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి అధికారులకు వివరించారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు,ఇతర అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.మాస్టర్ ప్లాన్ ఆధారంగా ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధికారులు,ప్రజాప్రతినిధులకు ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి స్వామివారి శేష వస్త్రం,తీర్థప్రసాదాలు,స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.ఈ కార్యక్రమంలో సహాయ స్థపతి సంజయ్,ఏఈ,అర్చకులు మధుసూదనాచారి,రమేష్,శశాంకదాస్,తాటికుంట చంద్రశేఖరరెడ్డి,చంద్రశేఖరరావు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ పౌర్ణమికి కన్నుల పండువగా స్వయంభూ తిమ్మప్ప స్వామి రథోత్సవం

## - వైభవంగా స్వామివారి కళ్యాణం-రథదాత దంపతులకు ఘన సన్మానం





**మల్దకల్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఆదిశిలా క్షేత్రమైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి) దేవాలయంలో శ్రావణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రథోత్సవం,స్వామివారి కళ్యాణం,అన్నదాన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.మల్దకల్ గ్రామానికి చెందిన దామ శంకరయ్య,పార్వతమ్మ దంపతులు 2012లో టేకు చెక్కతో రథాన్ని తయారు చేయించి శ్రీ తిమ్మప్ప స్వామివారికి సమర్పించారు.అప్పటి నుంచి ఆ రథం స్వామివారి సేవలో కొనసాగుతూ ఆలయానికి ఆదాయాన్ని సమకూరుస్తోంది.ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి సందర్భంగా రథదాతలు దామ శంకరయ్య,పార్వతమ్మ దంపతులు రథోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.అందులో భాగంగా శుక్రవారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా రథదాతలు దామ శంకరయ్య,పార్వతమ్మ దంపతులు,వారి కుటుంబ సభ్యులు,భక్తుల సమక్షంలో రథోత్సవాన్ని నిర్వహించారు.అనంతరం దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణమాన్య పట్వారి ప్రహ్లాదరావు,ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రథదాతలు,వారి కుటుంబ సభ్యులను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు.

### ఘనంగా తిమ్మప్ప స్వామి కళ్యాణం

శ్రావణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ తిమ్మప్ప స్వామివారి కళ్యాణాన్ని వేద పండితులు, అర్చకులు,వాల్మీకి పూజారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రథదాతలు దామ శంకరయ్య,పార్వతమ్మ దంపతులతో పాటు గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ,గోపాల్ దంపతులు,అక్కల రమాదేవి,గద్వాల రాఘవేంద్రలు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు.కళ్యాణంలో పాల్గొన్న వారికి ఆలయ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రం,తీర్థప్రసాదాలను అందజేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన సరిత తిరుపతయ్య

**గద్వాల ఆగస్టు 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



రాఖీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమైక్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.సీఎం రేవంత్‌రెడ్డికి ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం కోసం ఆయన నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని కోరారు.అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పశుపోషకులు,గొర్రెలు,మేకల పెంపకందారుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సరిత తిరుపతయ్య విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా వికలాంగుల ఆవిర్భావ దినోత్సవం




**గద్వాల ఆగస్టు 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ఆధ్వర్యంలో వికలాంగుల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ,2007 ఆగస్టు 28న వికలాంగుల హక్కుల పరిరక్షణ సంఘం (విహెచ్‌పీఎస్) ఆవిర్భవించిందని తెలిపారు.అప్పటి నుంచి ఎమ్మార్పీఎస్‌తో కలిసి ప్రతి సంవత్సరం ఆగస్టు 28న విహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మాదిగ సమాజంలో ఎమ్మార్పీఎస్‌కు ఉన్న గౌరవం, వికలాంగుల సమాజంలో విహెచ్‌పీఎస్‌కు ఉందని అన్నారు.వికలాంగుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేటీదొడ్డి మండల ఇన్‌చార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వన్నప్ప,ఎంఎస్పీ మండల అధ్యక్షుడు జిందప్ప,విహెచ్‌పీఎస్ నాయకులు కొండన్న,తాయప్ప,నక్కల నరసింహులు,ఆంజనేయులు,విష్ణు,కర్రెప్ప,బస్వరాజు, డీఎస్పీ నరసింహ,రాజు,పాంటప్ప,కరెప్ప తదితరులు పాల్గొన్నారు.ఖ

# కేజీబీవి విద్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు

## - కేజీబీవీ విద్యార్థినులతో డీఈఓ రమేష్ కుమార్ ఆత్మీయ కలయిక

## - విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన డీఈఓ





**నాగర్ కర్నూల్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

రాఖీ పండుగను పురస్కరించుకుని శుక్రవారం తాడూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో రాఖీ పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థినులు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ను సోదరభావంతో రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థినులు ఎంతో ఆప్యాయతతో రాఖీలు కట్టడంతో డీఈఓ రమేష్ కుమార్ వారిని అభినందించారు. రాఖీ పండుగ యొక్క ప్రాధాన్యతను విద్యార్థినులకు వివరించారు. సోదరభావం, ఆప్యాయత, పరస్పర గౌరవం, కుటుంబ విలువలను పెంపొందించడంలో ఇటువంటి పండుగలు ఎంతో ముఖ్యమైనవని, విద్యార్థినులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.రాఖీ వేడుకల అనంతరం డీఈఓ రమేష్ కుమార్ విద్యార్థినులతో కొద్దిసేపు ఆప్యాయంగాముచ్చటించారు. వారి చదువుకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోవిద్యార్థినులకు అందుతున్న విద్య, వసతులు, భోజనం తదితర అంశాలపై వివరాలుతెలుసుకున్నారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.విద్యార్థినులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన డీఈఓ వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతో విద్యార్థినులు కూడా ఎంతో ఉత్సాహంగా స్పందించారు. తమ మధ్యకు వచ్చి రాఖీలు కట్టించుకోవడంతో పాటు తమతో కలిసి భోజనం చేయడం పట్ విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు.రాఖీ వేడుకలకు ప్రత్యేకతను తీసుకొచ్చే విధంగా డీఈఓ రమేష్ కుమార్ కేజీబీవీ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారిలో ఆత్మీయత, భరోసా కల్పించేలా వ్యవహరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పరస్పర ఆత్మీయతతో మెలిగినప్పుడే విద్యా వాతావరణం మరింత ఆహ్లాదకరంగా ఉంటుందని డిఇఓ తెలిపారు.ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.కేజీబీవీలలో చదువుతున్న బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థినుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రతి పొలంలో వ్యవసాయ కుంట ఉండాలి

## వర్షపు నీటిని ఒడిసిపట్టి.. భూగర్భ జలాలను పెంచుకుందాం : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

రైతులందరూ తమ వ్యవసాయ క్షేత్రాల్లో వ్యవసాయ కుంటలను నిర్మించుకుని వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పిలుపునిచ్చారు. వ్యవసాయ కుంటల ద్వారా నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని, వర్షాభావ పరిస్థితుల్లో పంటలకు సాగునీరు అందించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.శుక్రవారం నవాబ్‌పేట మండలం రాంసింగ్ తండాలో అదనపు కలెక్టర్ పర్యటించారు. తండా పరిధిలో రైతుల వ్యవసాయ భూముల్లో నిర్మించిన వ్యవసాయ కుంటలను ఆయన స్వయంగా పరిశీలించారు. కుంటల నిర్మాణం, వాటి వినియోగం, వర్షపు నీటి నిల్వ తదితర అంశాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రైతులతో మాట్లాడిన అదనపు కలెక్టర్.. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా వ్యవసాయ కుంటల్లో నిల్వ చేసుకోవాలని సూచించారు. నిల్వ చేసిన నీటిని పంటల సాగు సమయంలో, ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు నీటిపారుదలకు వినియోగించుకోవచ్చని తెలిపారు.వ్యవసాయ కుంటలతో భూగర్భ జలాల లభ్యత మెరుగుపడటంతో పాటు పంటలకు అవసరమైన సమయంలో నీరు అందుబాటులో ఉంటుందని, తద్వారా పంట దిగుబడులు పెరిగి రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని మధుసూదన్ నాయక్ వివరించారు.



**రైతులతో కలిసి రాఖీ వేడుకలు:**

పర్యటన సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి రాఖీ పండుగను జరుపుకున్నారు. రైతులు ఆయనకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. రైతులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆయన.. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయంలో వైభవంగా రక్షాబంధన్ వేడుకలు

**గద్వాల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా దరూర్ మండలం పెద్ద చింతరేవులలోని 15వ,శతాబ్దం నాటి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ వేడుకలను శాస్త్రోక్తంగా,వైభవంగా నిర్వహించారు. వ్యాసరాయుల వారిచే ప్రతిష్ఠించబడిన ఈ ఆలయంలో నేటికీ నిత్య పూజలు కొనసాగుతున్నాయి.శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఉడిపి పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాధీశ శ్రీపాదుల వారు ఆంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద చింతరేవుల అన్నప్రసాద భవనంలో శ్రీ 1008 శ్రీ విద్యాదీశ శ్రీపాదుల వారు,శ్రీ 1008 శ్రీ విద్యారాజేశ్వర శ్రీపాదుల వారి ఆధ్వర్యంలో మూల రాములవారికి వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేదమూర్తులైన బ్రాహ్మణులకు సామూహిక రక్షాబంధనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పీఠాధిపతుల ఆధ్వర్యంలో వరమహాలక్ష్మి వ్రతాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు.జగజ్జనని అమ్మవారి కృపాకటాక్షాలు పొందేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు.అమ్మవారి కృప ఉంటే అన్నీ ఉన్నట్లేనని ఆయన పేర్కొన్నారు.జ్ఞాన సంపద వృద్ధి కోసం హయగ్రీవ పూజలు నిర్వహించారు. వరమహాలక్ష్మి వ్రతానికి ముందు గోపూజ నిర్వహించి,ప్రత్యేక యజ్ఞ మండపంలో నవగ్రహ,పవమాన హోమాలను నిర్వహించారు.పీఠాధిపతులు భక్తులకు రామాయణ, భాగవత ప్రవచనాలు అందించారు.కర్ణాటక,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు పీఠాధిపతులు ఆశీర్వచనాలు అందించారు.అనంతరం పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్య చక్రవర్తి కేశవాచార్యులు,అర్చకులు ఆధ్య వామనాచారి,ఆధ్య కిష్టాచారి,ఆధ్య మధ్వాచారి,దేవాలయ చైర్మన్ గిరిరావు,భక్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# నీట్ పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

## పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు సిద్ధంగా ఉండాలి: అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లాలో ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్ పీజీ 2026 పరీక్షను ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లిలో ఏర్పాటు చేసిన ఫాతిమా స్కూల్, ధర్మాపూర్‌లోని జేపీ ఎన్ సీ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు కల్పించనున్న మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆగస్టు 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని సూచించారు.పరీక్షా నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పరీక్షను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, పర్యవేక్షణ, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.





# విశ్రాంత జీవితాన్ని సామాజిక సేవకు అంకితం చేయాలి

## - సేవా స్ఫూర్తికి రిటైర్‌మెంట్ ఉండదు!

## - మాజీ రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ నాయకుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి



**వనపర్తి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):**

పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ విశ్రాంత సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాలు, వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావాలని మాజీ రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ నాయకుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. బీఎస్ఎన్ఎల్‌లో 32 ఏళ్లపాటు సేవలందించి సోమవారం పదవీ విరమణ చేస్తున్న తలారి వెంకటస్వామిని వనపర్తి భగీరథ కాలనీలోని ఆయన నివాసంలో చంద్రశేఖర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విధుల్లో చూపిన అంకితభావాన్ని సామాజిక సేవలోనూ కొనసాగించాలని అన్నారు. బీఎస్ఎన్ఎల్‌లో వెంకటస్వామి అందించిన సేవలను కొనియాడుతూ వినియోగదారులతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని, సేవా స్ఫూర్తిని అభినందించారు. కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, ఆర్.సి. రమేష్‌చంద్ర, బైరోజు చంద్రశేఖర్, బండారు శ్రీనివాస్, డా. కంటే నిరంజనయ్య, డా. బి. శ్యాంసుందర్, కౌసల్య, ప్రవీణ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల మధ్య రాఖీ పండుగ

## - సోదర సోదరీమణుల ప్రేమను చాటిన ఆర్టీసీ సిబ్బంది

**వనపర్తి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):**

రాఖీ పౌర్ణమి సందర్భంగా వనపర్తి ఆర్టీసీ డిపో సిబ్బంది విధి నిర్వహణతో పాటు సోదర, సోదరీమణుల ఆప్యాయతను చాటుకున్నారు. ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చడమే తమ బాధ్యతగా భావిస్తూ.. రాఖీ పండుగ రోజున కూడా విధుల్లో నిమగ్నమయ్యారు. డిపోలో మహిళా ఉద్యోగులు తోటి ఉద్యోగులకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. పలువురు ఉద్యోగులు తమ సోదర, సోదరీమణులతో రాఖీలు కట్టించుకోవడంతో పాటు వారికి రాఖీలు కట్టి పండుగను జరుపుకున్నారు. ప్రయాణికుల మధ్యే రాఖీ పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని ఉద్యోగులు తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా ఎంతోమంది అక్కాచెల్లెళ్లను, అన్నదమ్ములను వారి కుటుంబ సభ్యుల వద్దకు సురక్షితంగా చేర్చడంలో భాగస్వాములవడం సంతృప్తినిస్తోందని ఆర్టీసీ సిబ్బంది పేర్కొన్నారు. బస్సుల్లో ప్రయాణికుల మధ్య సోదర, సోదరీ ప్రేమను పంచుకుంటూ విధి నిర్వహించడం తమకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందన్నారు.





# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**గద్వాల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్యాధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆలంపూర్ చౌరస్తాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పనిచేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో రోగులు ఎందుకు రావడం లేదని వైద్యాధికారులను ప్రశ్నించారు.ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందించకుండా కర్నూలు,ఇతర ఆసుపత్రులకు రోగులను రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆసుపత్రిలోని రోగులను కలెక్టర్ పలకరించి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఇన్‌పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని ప్రతిరోజూ పరిశీలిస్తూ అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.రోగులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు.అనంతరం ల్యాబ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతిరోజూ వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి,రోగులకు పరీక్షల నివేదికలను సకాలంలో అందించాలని ఆదేశించారు.గైనిక్, యూఎస్‌జీ,ఫార్మసీ,ఈసీజీ తదితర విభాగాలను సందర్శించి సిబ్బంది పనితీరును పరిశీలించారు.హాజరు రిజిస్టర్‌తో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు.కొంతమంది సిబ్బంది తరచూ సెలవులు పెట్టడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ సరైన పనితీరు కనబరచకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నందున పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని,ఆసుపత్రి పరిసరాల్లోని పొదలను తొలగించాలని ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ఏజెన్సీని నియమించాలని సూచించారు.ఆసుపత్రి ప్రహరీ కొంత భాగం కూలిపోయిన విషయాన్ని గమనించిన కలెక్టర్ మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ పర్యటనలో ఆసుపత్రి పర్యవేక్షకుడు సయ్యద్ పాషా,ఉండవెల్లి మండల తహసీల్దార్ ధరణిషా తదితరులు పాల్గొన్నారు.



# గండీడ్ మండలంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

## అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ

**గండీడ్:**

రాఖీ పౌర్ణమి సందర్భంగా గండీడ్ మండలంలోని పలు గ్రామాల్లో హిందువులు రాఖీ పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయతలు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే ఈ పవిత్రమైన రోజున సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్లు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని, స్వీట్లు తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. “నీకు నేను రక్ష... నాకు నువ్వు రక్ష” అనే నమ్మకంతో సోదరసోదరీమణుల మధ్య ప్రేమాభిమానాలను మరింత బలపరిచే పండుగగా రాఖీ పౌర్ణమిని హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టంగా భావిస్తారు.రాఖీ పౌర్ణమి కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాకుండా, కుటుంబ బంధాలు, ఆత్మీయత, పరస్పర నమ్మకం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని పండుగను సంతోషంగా జరుపుకున్నారు.గండీడ్ మండలంలోని ప్రజలు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుకుంటూ, సోదరభావంతో ఒకరికొకరు రాఖీలు కట్టుకుని పండుగను ఘనంగా నిర్వహించారు. దీంతో మండలంలోని గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది.



# నర్వలో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎంపీడీవో

నరు ఆగస్టు 28 ప్రజా జ్యోతి .



నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎంపీడీవో శ్రీనివాసులు, ఈ సందర్భంగా గ్రామంలోని ఎరుకలి అంజన్న కు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లును నిర్మించు కొన్నారు, ఈ ఇల్లు శుక్రవారం గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ యొక్క గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీ శ్రీనివాస్ నర్వ గ్రామ సర్పంచ్ టి హనుమంత్ రెడ్డి ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి హాజరై రుబ్బెన కట్ చేసి గృహప్రవేశం చేశారు, ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శరణప్ప కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్దల అంజనేయ రెడ్డి , వార్డు మెంబర్ భాగ్యలక్ష్మి కురుమూర్తి తదితరులు, పాల్గొన్నారు.

# నర్వలో ఘనంగా రాఖీ పండగ




నరు ఆగస్టు 28 ప్రజా జ్యోతి

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాలలో శుక్రవారం ఘనంగా రాఖీ పౌర్ణమి పండగను మండల ప్రజలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఆడపడుచులు తమ పుట్టిన్లకు వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టి తోబుట్టులతో ప్రేమానురాగాలను పంచుకొని కుటుంబ సభ్యులతో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఇదే విధంగా మండల కేంద్రంలోని కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, తన తోబుట్టువులు వచ్చి పాఠశాలలో రాఖీలు కట్టారు

# గడువులోగా అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలు పూర్తి చేయాలి

## అధికారులకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం



మహబూబ్‌నగర్, ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, హౌసింగ్ ఏఈలతో వెబెక్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండలాల వారీగా పలు ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు. ఫామ్ పాండ్లు, సోక్ పిట్లు, లేబర్ రిపోర్టు, ఇందిరమ్మ ఇళ్లు, వీబీ–గ్రామీణ ఉపాధి కార్యక్రమాలు, చేయూత పింఛన్లు, వనమహోత్సవం తదితర కార్యక్రమాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్యక్రమానికి నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఫామ్ పాండ్లు, సోక్ పిట్ల నిర్మాణ పనులతో పాటు ఉపాధి హామీ పథకానికి సంబంధించిన లేబర్ రిపోర్టులను ఎప్పటికప్పుడు నమోదు చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. చేయూత పింఛన్ల విషయంలో అర్హులైన లబ్ధిదారులకు పథకం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా చేపట్టిన మొక్కల నాటే కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు, నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా, నిర్దేశిత గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి, డీపీఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, పీడీ హౌసింగ్ ఉపేందర్ రెడ్డి, అదనపు డీఆర్‌డీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## – ఈ నెల 31న జోగులాంబ రైల్వే స్టేషన్‌ను పరిశీలించనున్న కిషన్‌రెడ్డి






**గద్వాల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అలంపూర్ పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ నెల 31న కేంద్ర మంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం అలంపూర్‌లో పర్యటించిన కలెక్టర్ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా శ్రీ బాలబ్రహ్మేశ్వర జోగులాంబ రైల్వే స్టేషన్‌ను సందర్శించిన కలెక్టర్ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రయాణికుల వేచి ఉండే హాళ్ల,టికెట్ కౌంటర్,ఇతర విభాగాలను తనిఖీ చేశారు. జోగులాంబ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు,స్టేషన్ మీదుగా రైళ్ల రాకపోకల వివరాలను అసిస్టెంట్ రైల్వే డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసరావు కలెక్టర్‌కు వివరించారు. రైల్వే డబ్లింగ్ పనులకు అవసరమైన భూసేకరణ జిల్లా పరిధిలో పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం అలంపూర్ పట్టణంలోని హరిత హోటల్‌ను సందర్శించిన కలెక్టర్, కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. తదుపరి అలంపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి,22ఏ కింద ఉన్న వ్యవసాయ,వ్యవసాయేతర భూముల వివరాలను సేకరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లు,వారికి నోటీసుల పంపిణీ,హియరింగ్ ప్రక్రియలపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం ప్రసాద్ పథకం కింద నిర్మించిన భవనాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడి అన్నప్రసాద కేంద్రం నిర్వహణపై ఆరా తీసి,భక్తులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అలంపూర్ ఆలయాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సౌండ్ అండ్ లైట్ షోను కేంద్ర మంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో పర్యాటక శాఖ అధికారులు పర్షవేది,వినోద్‌కుమార్,విక్రమ్,అలంపూర్ తహసీల్దార్ ప్రభాకర్,ఎంపీడీవో చంద్రకళ,మున్సిపల్ కమిషనర్ రాజేష్,ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు రాఖీలు కట్టిన బాల సదనం చిన్నారులు



**గద్వాల ఆగస్టు 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు బాల సదనం చిన్నారులు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు కలెక్టర్‌కు రాఖీలు కట్టగా,ఆయన వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,చిన్నారులు చూపిన ప్రేమ,ఆప్యాయత తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని అన్నారు. వారితో కలిసి రాఖీ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. బాల సదనం చిన్నారుల చదువు,ఆరోగ్యం,సంక్షేమం కోసం ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. చిన్నారులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం బాల సదనం చిన్నారులకు కలెక్టర్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ నర్సింహులు, సూపరింటెండెంట్ వెంకటేశ్వరి,పీఓఐసీ ఇన్‌చార్జి సురేష్,బాల సదనం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మద్యం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- విద్యా సంస్థలలో విద్యార్థులకు సామాజిక నైతిక విలువలను అందించాలి

- ఎబివిపి నాయకులు వినయ్ కుమార్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):**

మఖ్తల్ పట్టణ కేంద్రంలో 27 ఆగస్టు తెల్లవారుజామున ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదాన ప్రాంగణంలో ఉన్న ఒక మహిళపై  మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు అత్యాచారం చేసి ఆమెను తీవ్రంగా గాయపరచడమే కాకుండా  తన తల్లిపై జరుగుతున్న ఆ అమానుష ఘటనను అడ్డుకునే ప్రయత్నం చేసిన 12 ఏళ్ళ కొడుకును కూడా తీవ్రంగా గాయపరచడం సమాజాన్ని తీవ్రంగా కలచివేసింది.  పై సంఘటనకు కారకులైన వారిని తీవ్రంగా శిక్షించాలని ఏబీవీపీ తరఫున డిమాండ్ చేస్తూ మఖ్తల్ పట్టణంలో ఇప్పటికే ఉన్న పోలీసుల నిఘా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని రాత్రిపూట పెట్రోలింగ్  నిబంధనలను మరింత కఠినం చేయాలని కోరారు. మఖ్తల్ పట్టణ కేంద్రంలో సిటీ కల్చర్ పేరుతో కొందరు యువకులు మత్తుపదార్థాలకు బానిసలుగా మారుతున్నారని విచ్చలవిడి దూమపానం, మద్యపాన వినియోగాలతో అనారోగ్య సమస్యలతో పాటు అనేక చెడు వ్యసనాలకు కూడా ఆకర్షితులవుతున్నారని కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు అధికారులతో పాటు కుటుంబ సభ్యుల పర్యవేక్షణతో మాత్రమే ఈ మాదకద్రవ్యాల మహమ్మారిని నియంత్రించడానికి వీలవుతుందని అన్నారు. మఖ్తల్ పట్టణంలో ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా కొనుగోలు చేసే సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు.  రాత్రి వేళలో ఇష్టానుసారంగా అమ్మకాలు జరిపే బెల్ట్ షాపులతో పాటు , పాన్ షాపులు సిగరెట్ గుట్కా వంటి నిషేధిత పదార్థాల క్రయవిక్రయాలు జరిగే స్థలాలపై కూడా దృష్టి సారించాలని పోలీసు శాఖను కోరారు. మక్తల్ పట్టణ కేంద్రంలోని కొన్ని పాఠశాలలు , ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కూడా రక్షణ లేని వసతుల కారణంగా కూడా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్నది కావున సీసీటీవీ పర్యవేక్షణ, లైటింగ్ ఏర్పాటు చేయడం వంటి భద్రత చర్యలు తీసుకోవాలని పాఠశాల కళాశాలల సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు వినయ్ కుమార్,అంబ్రేష్, రమేష్,వినయ్,శివ, తదితరులు పాల్గొన్నారు.




# మహిళపై అత్యాచారం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్ నారాయణపేట జిల్లా డీఎస్పీ మహేష్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):**

మఖ్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 53 ఏళ్ల మహిళపై జరిగిన అత్యాచారం కేసులో పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ మహేష్ తెలిపారు.ఈ ఘటనపై మక్తల్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి మహేష్ పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుని వివరాలు వెల్లడించారు. మహిళపై జరిగిన అత్యాచారం కేసులో మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ ఐ ఆర్ .342/2026, సెక్షన్ 70(1) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి బాధితురాలిని రక్షించి మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు. మహిళా ఎస్ఐ బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేశారు.  ,జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితులైన వారు మక్తల్ చెందిన బోయ అరవింద్ (19), బోయ విజయ్ (19)లను అరెస్ట్ చేసి, కేసుకు సంబంధించిన తదుపరి చట్టపరమైన ప్రక్రియలో భాగంగా రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ మహేష్ తెలిపారు.కేసును త్వరగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన మఖ్తల్ సిఐ రాంలాల్, ఎస్సై రాజుతో పాటు పోలీస్ సిబ్బందిని డీఎస్పీ మహేష్ అభినందించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బాధితురాలికి అవసరమైన పోలీసు సహాయం అందిస్తామని పేర్కొన్నారు. కేసులో తదుపరి దర్యాప్తు మరియు చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని డీఎస్పీ తెలిపారు.




# నారాయణపేట జిల్లా ఛత్రపతి శివాజీ సేన అధ్యక్షుడిగా బాదేపల్లి నరేష్ గౌడ్ ఎన్నిక



**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 28( ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా ఛత్రపతి శివాజీ సేన అధ్యక్షుడిగా మక్తల్ పట్టణానికి చెందిన బాదేపల్లి నరేష్ గౌడ్ను నియమించినట్లు ఛత్రపతి శివాజీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తోట మధుకర్ తెలిపారు.

నారాయణపేట జిల్లాలో జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఛత్రపతి శివాజీ సేనను మరింత బలోపేతం చేయడంతో పాటు, సంస్థ కార్యకలాపాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలను బాదేపల్లి నరేష్ గౌడ్‌కు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు బాదేపల్లి నరేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తోట మధుకర్‌కు, అలాగే ఛత్రపతి శివాజీ సేన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలు, ధైర్యసాహసాలు, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని నరేష్ గౌడ్ తెలిపారు. నారాయణపేట జిల్లాలో సంస్థను గ్రామస్థాయి వరకు విస్తరించి, యువతను సంఘటితం చేసి, ఛత్రపతి శివాజీ సేనను మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన అన్నారు





# పోలీసు సోదరులకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారి

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 28( ప్రజా జ్యోతి)**

రాఖీ పండుగ సందర్భంగా నారాయణపేట పట్టణంలో ఆత్మీయ వాతావరణం నెలకొంది. బ్రహ్మకుమారి జయ అక్కయ్య నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి, దామరగిద్ద ఎస్ఐ నరేష్‌తో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.పోలీసుల సేవలను గుర్తించి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన బ్రహ్మకుమారి జయ అక్కయ్యకు పోలీస్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ రాఖీ పండుగను సోదరభావంతో, ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# వైభవంగా మార్కండేయ స్వామి పల్లకి సేవ

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**




నారాయణపేట పట్టణంలోని సుభాష్ రోడ్డు లో వెలిసిన భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకం, బిల్వర్చన, పుష్పర్చాన విశేష పూజలు చేపట్టారు. మహా మంగళహారతి నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం యజ్ఞం, యజ్ఞోపవితా దారణ నిర్వహించారు. సాయంత్రం సుభాష్ రోడ్ లోని భక్త మార్కండేయ స్వామి వారి పల్లకి సేవ భక్తులు, భక్తి భజన సంకీర్తనలు ఆలపిస్తూ పట్టణ పురవీధుల మీదుగా సెంటర్ చౌక్, సరప్ బజార్ గుండా మీదగా ఊరేగింపుగా చేపడుతూ పరిమళాపురంలోని శ్రీ అనంతశయన ఆలయం వరకు పల్లకి సేవా అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతశయన స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం అదే మార్గంలో భక్త మార్కండేయ స్వామి దేవాలయం చేరుకున్నారు.. అంతకుముందు ఆలయంలో పద్మశాలి కుల సభ్యులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ క్యాతన్ రఘునాథ్, కార్యదర్శి తిలక్ బాబు, ఉపాధ్యక్షులు సబరి శ్రీనివాస్, తాటి కృష్ణ, కోశాధికారి కర్లీ నరసింహులు, గౌరవ అధ్యక్షులు మెడికల్ రాములు, పగడాకుల వెంకటరాములు,ప్రచార కమిటీ సభ్యులు శ్రీధర్ సర్గం ,కర్లీ వర ప్రసాద్ మరియు సభ్యులు, భజన మండలి సభ్యులు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

# కారోబార్లపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికావు

## - వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలి

## - సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.ఎన్. రమేష్

**చిన్నంబావి, ఆగస్టు 28(ప్రజాజ్యోతి)**

గ్రామపంచాయతీ కార్మికులు, కారోబార్లపై బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఆర్.ఎన్. రమేష్ అన్నారు. శుక్రవారం చిన్నంబావి మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ.. ఈ నెల 24న గ్రామపంచాయతీ కార్మికుల వల్లే గ్రామాల అభివృద్ధి ఆగిపోయిందని, వారి వల్లే గ్రామాలు చెడిపోతున్నాయని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. గ్రామాల అభివృద్ధిలో నిరంతరం సేవలందిస్తున్న కార్మికులను ప్రజాప్రతినిధి అవమానించేలా మాట్లాడటం సరికాదన్నారు.

### 40 ఏళ్లుగా సేవలు

పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థ 2000 సంవత్సరంలో ఏర్పడకముందే 1981 నుంచి కారోబార్లు గ్రామపంచాయతీల నిర్వహణలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. గతంలో కేవలం రూ.100 నుంచి రూ.200 వరకు వేతనాలతో పనిచేస్తూ గ్రామ రికార్డుల నిర్వహణ, పన్నుల వసూళ్లు, రెవెన్యూ, పంచాయతీరాజ్ కార్యక్రమాలతో పాటు రేషన్‌కార్డు, ఇందిరమ్మ సర్వేలు, ఓటరు నమోదు, గ్రామసభల నిర్వహణ తదితర పనుల్లో కీలకంగా వ్యవహరించారని వివరించారు. అధికారులు గ్రామాలను సందర్శించిన సమయంలో కూడా కారోబార్లు అవసరమైన సహకారం అందించారని తెలిపారు. ఇలాంటి సేవలు అందిస్తున్న కారోబార్లను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.

### క్షమాపణ చెప్పాల్సిందే

ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని గ్రామపంచాయతీ కార్మికులు,




కారోబార్లకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రమేష్ డిమాండ్ చేశారు. కార్మికుల ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కార్మికులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్మికుల ఆత్మగౌరవం కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు అక్తర్ పాషా, మండల అధ్యక్షుడు గోపాల్, నాయకులు మాషయ్య, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిపల్లిలో నూతన ఇందిరమ్మ ఇంటిని గృహప్రవేశం

- గ్రామ సర్పంచ్ మాదగౌని  కవిత ప్రభంజనం గౌడ్

-మాజీ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి

-సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్

-కొప్పునూరు సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న

-సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు పెబ్బేటి తేజరెడ్డి

-మండల ఉపాధ్యక్షులు జ్యోతి గౌడ్

**చిన్నంబావి ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన 1), పద్మమ్మ లక్ష్మయ్య గౌడ్  2), లచ్చులమ్మ కృష్ణయ్య గౌడ్ ల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ముఖ్యమంత్రి ఎనమల రేవంత్








రెడ్డి గారికి, మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి, సర్పంచ్ కవిత ప్రబంజన్ గౌడ్ గారికి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ నాయకులు మాకు సహకరించి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాధవి మాధవ్ రెడ్డి, మోహన్ రెడ్డి, కార్యదర్శి జయపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్, నరేష్ గౌడ్, ధర్గయ్య, అల్లెన్న గౌడ్, కవిందర్ గౌడ్, రామన్ గౌడ్, సుకుమార్, పబ్బ నరసింహ గౌడ్, మండ్ల శ్యాం కుమార్, బిట్టు, తదితరులు పాల్గొన్నారు.